



# రస'రమ్యం'

కె.వాసవదత్తరమణ

"వదినా, వదినా!" గావుకేక పెట్టాడు కార్తీక్.

ఆ అరుపుతో కంగారుగా అతని రూమ్‌లోకి పరుగెత్తుకుంటూ వచ్చింది రమ్య.

"వదినా, నా సాక్స్ ఎక్కడ పెట్టావు?" అటూ ఇటూ వెతుకుతూ అన్నాడు.

వస్తున్న నవ్వును ఆపుకుంటూ "కార్తీక్! పొద్దున్నే ఎంత లేపినా త్వరగా లేవవు. నిదానంగా నిద్రలేచి ఇప్పుడు చూడు, ఎంత కంగారు పడుతున్నావో" అంది.

"వదినా, మాట్లాడడానికి కూడా అస్సలు టైం లేదు, ప్లీజ్ నువ్వు కూడా వెతుకు"

"ఎక్కడికి పోతాయ్ కార్తీక్, ఇదిగో ఇక్కడే పెట్టానుగా" అంటూ తీసి ఇచ్చింది.

"అమ్మా, థాంక్యూ, ఇవాళ ఆఫీసులో ఇంటర్వ్యూలు ఉన్నాయి వదినా, అందరూ ఫ్రెషర్స్! అందుకే నేను త్వరగా వెళ్ళాలి!" చిలిపిగా నవ్వుతూ షూస్ వేసుకుంటూ అన్నాడు.

"గుడ్..గుడ్.. ఆ ఇంటర్వ్యూస్‌లో ఎవరయినా మంచి అమ్మాయి దొరుకుతుందేమో చూడు. నాకు రోజూ నీ సాక్స్ వెతికి ఇచ్చే పని తప్పుతుంది"

"డెఫినెట్‌లీ వదినా, నీ విముక్తికోసం నేను కృషి చేస్తాను. నాకు నా డ్రీమ్‌గర్ల్ దొరకడం కోసం నువ్వు ప్రే చేయి"

"తథాస్తు!" అని, "రా..టిఫిన్ చల్లారిపోతుంది" అంటూ వెళ్ళిపోయింది.

'అన్నయ్య చాలా లక్కీ!' ఆమె వంక ఎడ్మైరింగ్‌గా చూస్తూ, కార్తీక్ మనసులో అనుకున్నాడు.

☆ ☆ ☆

ఆఫీసులో లిఫ్ట్ డోరు తెరుచుకోగానే ఎదురుగా సోఫాలో అన్నీ కలర్స్! అంతమంది మెరుపుతీగల్లాంటి అమ్మాయిల్ని చూసిన కార్తీక్ గుండె ఝల్లుమంది.

'అబ్బా, ఆ ఎల్లో టీ-షర్ట్ అమ్మాయి ఎంత బావుందో' అనుకుంటూ తన క్యాబిన్‌లోకి దూరాడు.

ఆ రోజంతా ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్‌లతో ఫాస్ట్‌గా టైం గడిచిపోయింది. మధ్య మధ్యలో ఆ అమ్మాయి అతని కళ్ళముందు మెరుపులా మెరుస్తూ అతని మనస్సును అయస్కాంతంలా లాగేస్తూనే ఉంది.

ఒక వారం తర్వాత-

"హలో! ఐ యామ్ కీర్తి! ఈవాళే జాయిన్ అయ్యాను" ఎల్లో టీషర్ట్ అమ్మాయి వెన్నెల నవ్వుతో ఎదురుగా!

"ప్లీజ్!" ఛైర్ వంక చేయి చూపించాడు.

"థాంక్యూ"

"బి.టెక్ కంప్యూటర్స్ హైదరాబాదులోనే చేసినట్టున్నారు కదా!" ఏదో అడగాలనుకున్నట్టుగా అడిగాడు.

"అవును"

"మరి క్యాంపస్ రాలేదా?"

"వచ్చింది. కానీ జాయిన్ కాలేదు" బుల్లెట్‌లా వచ్చిందామాట.

"ఏం! ఎందుకని?"

"స్టేట్స్‌కి వెళదామన్నది నా డ్రీమ్, కానీ వీసా రిజెక్ట్ అయ్యింది"

"మరీ జాబ్ ఎందుకు? టైం పాస్‌కా?" చటుక్కున అన్నాడు బాస్ హోదాలో.

"ఫ్రాంక్లీ స్పీకింగ్ అంతే! మీ ఎం.డీ., మా డాడీ ఫ్రెండ్స్! అలా అని నేను ఇన్‌ఫ్లూయెన్స్‌తో ఈ జాబ్‌లో చేరలేదు. నా మెరిట్‌తోనే సెలెక్ట్ అయ్యాను" కొంచెం గర్వం, కొద్దిగా చిన్నతనం కలిసిన స్వరంతో మాట్లాడుతున్న కీర్తి అతనికి ముద్దొచ్చింది.

☆ ☆ ☆



ఒక నెల గడిచేటప్పటికి ప్రేమ ముంచుకువచ్చింది. రెండో నెల గడిచేటప్పటికి ఆమెని వదిలి ఉండలేని పిచ్చి తన్నుకువచ్చింది.

ఓ చల్లని సాయంత్రం.

"కీర్తీ! ఐ లవ్ యు" ప్రపోజ్ చేసాడు.

"అవునా, మరి ఇంత లేట్‌గానా ప్రపోజ్ చేయడం! "మీ టూ" అంటూ కీర్తి అల్లరిగా నవ్వింది.

"యాహూ!" ఎగిరి గంతేసాడు.

ఆరు మూన్‌లైట్ డిన్నర్‌లకి ఆరు ముద్దులు పెట్టింది. పది బైక్ రైడ్‌లకి పది కౌగిలింతలు పుచ్చుకొని అతను చక్కగా బ్యాలెన్స్ చేసాడు.

వాళ్ళ దూకుడు చూసి కంగారుపడి ఇంకో రెండు నెలల్లో పెళ్ళి ముహూర్తాలు పెట్టి పెద్దవాళ్ళు కాస్త జాగ్రత్తపడ్డారు.

☆ ☆ ☆

"కార్తీక్... టిఫిన్ తిను, టైమయిపోతుంది" రమ్య కేక పెట్టింది.

"వస్తున్నా వదినా, నా సెల్ కనబడటం లేదు" లోపల్నుంచి కేక పెట్టాడు.

"అబ్బా, కార్తీక్, కీర్తి ముందు ముందు నీతో ఎలా వేగుతుందో ఏమిటో? నువ్వేకదా ఇందాక హాల్‌లో ఛార్జింగ్‌కి పెట్టావు! అప్పుడే మర్చిపోయావా?"

"అవునవును కదా!"

"సరేలే, టిఫిన్ చల్లారిపోతుంది త్వరగా రా!"

రమ్య ఎదురుగా వచ్చిన శ్రీహర్షను చూసి ఏం మాట్లాడకుండా మౌనంగా అతని పక్కనుంచి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

ఆమె వంక చూస్తూ శ్రీహర్ష దీర్ఘంగా నిట్టూర్చడం చూసి కార్తీక్ ఆశ్చర్యపోయాడు.

'అరే, ఏమైంది అన్నయ్యా, వదినా ఇద్దరి ముఖాల్లోనూ అసలు వెలుగే లేదు' అనుకుంటూ "ఏం వదినా, అన్నయ్యతో రాత్రంతా ఫైట్ చేసావా ఏంటీ, రోజూ లేట్‌గా ఇంటికి వస్తున్నాడని?" డైరెక్టుగా అడిగేసాడు రమ్యని, టిఫిన్ తింటూ!

"నా నేచర్ అలాంటిదా కార్తీక్?" రమ్య సూటిగా అంది.

"అబ్బే, అలా అని కాదు, కానీ అన్నయ్య కూడా ఆ టైప్ కాదు"

"అవునవును, మర్చిపోయాను. మీ ఇద్దరి బ్లడ్ ఒక్కటే కదా"

"అబ్బ, అది కాదు వదినా!" తలకొట్టుకుంటూ అన్నాడు.

"వదిలేయ్ కార్తీక్, అయినా ఆడవాళ్ళను అర్థం చేసుకోవడంలో మీ మగవాళ్ళంతా ఒకే టైప్!" తినేసిన పళ్ళాల్ని సింక్‌లో పడేస్తూ నిర్లిప్తంగా అంది రమ్య!

"వదినా! ఎంత యూనివర్సల్ కొటేషన్ ఇచ్చావు?" వాతావరణాన్ని తేలిక చేయడానికి రెండు చేతులు జోడిస్తూ హాస్యంగా అన్నాడు.

" ఇట్స్ ట్రూ, పెళ్ళికి ముందు, పెళ్ళి తర్వాత మీ మగాళ్ళు రెండు డిఫరెంట్ క్యారెక్టర్స్‌లా విడిపోతారు!" హాల్లో ఉన్న శ్రీహర్షకి వాళ్ళ సంభాషణ లీలగా వినబడుతోంది. అతని మనస్సు బాధతో కుములుతోంది.

☆ ☆ ☆

"అన్నయ్య, వదిన మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ బాగా పెరిగిపోయింది. అక్కడ అమెరికాలో ఉద్యోగాలు తీసేయడం కాదుగానీ, ఇక్కడ వర్క్‌లోడ్ మా అన్నయ్యకి బాగా పెరిగిపోయింది. ఆఫీసులోని స్టాఫ్‌ని బాగా తగ్గించారు. పాపం చాలా టెన్షన్ పడుతున్నాడు. వదిన చాలా రిచ్ ఫ్యామిలీ నుంచి వచ్చింది. ఆమె ఆడింది ఆట పాడింది పాట. అందుకే అది అర్థం చేసుకోక తనని నిర్లక్ష్యం చేస్తున్నాడని మండిపడిపోతోంది. ఇవాళో రేపో వాళ్ళ అమ్మగారింటికి షిఫ్ట్ అవుతుందనిపిస్తోంది!"

"అది కేవలం మీ ఇంట్లో ప్రాబ్లమ్ మాత్రమే కాదు, ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పోవడంతో ఇంటింటి గొడవే అది!" తేలికగా నవ్వేస్తూ అంది కీర్తి!

"అబ్బ, ఎంత తేలిగ్గా తీసిపడేసావు? మరి, దీనికి సొల్యూషన్ ఏమిటి?"

"పురానే యాదే దిలానా, దో దిన్ ఉస్‌కో బాహర్ ఘుమానా!"

"అంటే!"

"పాతరోజుల్ని, తేనె రాత్రుల్ని మళ్ళీ గుర్తుచేసుకోవాలి. కొంచెం టైం ఎక్కువగా ఒకళ్ళకోసం ఇంకొకళ్ళు

## హిట్ కోసం...

తొలిచిత్రం 'దేవదాసు' హిట్. మలి చిత్రం 'పోకిరి' బంపర్ హిట్. ఇలియానా కెరీర్ అమాంతం రాకెట్‌లా దూసుకెళ్లిపోయింది. అయితే ఆ తర్వాత నుంచి ఆమెకి చెప్పుకోదగిన హిట్టు లేదు. తెలుగులో కోటి రూపాయలు డిమాండ్ చేసిన తారగా వార్తలకెక్కిన ఇలియానా ప్రస్తుతం హిట్టు కోసం ఆశగా ఎదురుచూస్తోంది. విష్ణుతో 'సలీం'లో, రవితేజతో 'కిక్'లోనూ నటిస్తున్న ఇలియానా నితిన్‌తో ఒక చిత్రం చేస్తోంది. ఈ మూడింటిలో ఏ ఒక్కటైనా ఆమె కెరీర్‌కి బూస్ట్ అవుతుందేమో!



స్పెండ్ చేయాలి! అంతే!"

"అబ్బ, ఇంత సింపుల్గా!"

"అంతే. కొంచెం ప్రేమజల్లు కురిపిస్తే చాలు, మీ వదిన అందమైన తీగలా అనురాగంతో మీ అన్నయ్యని అల్లుకుపోతుంది, చూడు!!"

"అదే నిజమైతే ఎంత బావుండును!"

☆ ☆ ☆

"ఏమైపోయాయో ఆ ప్రేమలు, నాకర్థం కావడమే లేదు కార్తీక్. జస్ట్ రెండేళ్ళలో ఎంత ఛేంజ్ చూడు. ఎప్పుడు చూసినా ఆఫీస్, టార్గెట్స్, ప్రోజెక్ట్స్ అంతే? నిన్నరాత్రి ఎప్పుడో పన్నెండింటికి వచ్చారు. వచ్చి పడుకున్నారు. తెల్లవార్లూ ఇంటికి రాలేదన్న టెన్షన్ నాకు. నేనూ ఓ మనిషినే అన్న స్పృహే లేదు. ఓ గుర్తింపే లేకుండా పోయింది నాకు. పైగా మార్నింగ్ లేచి 'సారీ' అంటారు. ఎందుకీ సారీలు?"

"అన్నయ్యకి వర్క్‌లోడ్ బాగా ఎక్కువయింది వదినా" నచ్చచెపుతున్నట్టుగా అన్నాడు కార్తీక్.

"కార్తీక్, ప్లీజ్ అతన్ని డిఫెండ్ చేయకు. ఏం అందరు మగవాళ్ళు ఉద్యోగాలు చేయడం లేదా? అందరూ ఇలాంటి నిస్సారమైన లైఫ్‌నే స్పెండ్ చేస్తున్నారా? లేదు కార్తీక్, అసలు మా మధ్య ఉండే అఫెక్షన్ అంతా పోయింది. నిజం ఏమిటంటే 'పెళ్ళి' అనే బంధం మా మధ్య ఉన్న ప్రేమని పూర్తిగా చంపేసింది" గబుక్కున ఆమె కళ్ళనుండి కన్నీళ్ళు జలజలా రాలాయి.

"వదినా ఏడవకు, ప్లీజ్!" కార్తీక్ కరిగిపోతూ అన్నాడు.

"ఇక ఏడుపే నాకు మిగిలింది. నా ప్రేమ నాకిదే మిగిల్చింది"

రమ్య కళ్ళముందు శ్రీహర్షతో ప్రేమ, పెళ్ళి అన్నీ ఒక్కసారి లీలగా తిరిగాయి.

☆ ☆ ☆

"రా! దగ్గరగా జరుగు!" హర్ష దగ్గరగా లాక్కున్నాడు.

"అబ్బా! ఇంకానా!" బైక్‌మీద అతన్ని గట్టిగా హత్తుకుపోతూ అల్లరిగా నవ్వింది రమ్య.

"టచ్ సరిపోలేదు" అలకగా అన్నాడు.

"హర్షా! చూస్తుంటే ఫస్ట్‌నైట్ వరకు ఆగేలా లేవునువ్వు" అతని నడుము చుట్టూ రెండు చేతులు పెనవేసి దగ్గరగా లాక్కుంటూ చెవి దగ్గర గుసగుసగా అంది.

చటుక్కున పక్కకి తిరిగి ఆమె బుగ్గమీద గట్టిగా ముద్దుపెట్టాడు. రమ్య ముఖంలో వేడి ఆవిర్లు, బైక్ రివ్వున దూసుకుపోయింది. మైకంగా అతని మీదకు వాలిపోయింది.

"రమ్య, మన పెళ్ళి ఇవాళే అయిపోతే ఎంత బావుండును అనిపిస్తోంది!"

"ఇంక మనం వెళ్ళి ఫ్రెండ్స్ అందర్నీ పెళ్ళికి పిలవడం ఎందుకు? మరి ఈ వెడ్డింగ్ కార్డ్స్ ఎందుకు, చెప్పు హర్ష?" చిలిపిగా అతని వంక చూస్తూ అంది రమ్య.



ఇంతలో అతని చేతిలో సెల్ మ్రోగింది. "హాయ్! దీప్! ఎక్కడున్నావురా?"

"ఓకే..ఓకే..థాంక్యూ! త్వరగా రాకండి!" హుషారుగా ఫోన్ పెట్టేసాడు.

"ఏమన్నాడు దీపు?"

"ఇంకో గంటకి వస్తాడుట! కీస్ తీసుకొని లోపల కూర్చోమంటున్నాడు!"

"దీనికి థాంక్స్, సిగ్గులేదు" రమ్య అతని భుజం మీద గిల్లింది.

"అబ్బా" అంటూ "పద లోపలికి, నిన్ను 'అబ్బా' అని నేనూ అనిపిస్తాను" కవ్వింపుగా అన్నాడు.

"ఏయ్, ఇలా అల్లరిచేస్తే పెళ్ళిపీటల మీద కాని, ఇక నీకు కనిపించను" బెదిరించింది నవ్వుతూ. తాళాలు తీసుకొని ఫ్లాట్‌లోకి వెళ్ళాక. "హమ్ తుమ్ ఏక్ కమ్‌రే మే బంద్ హో" అంటూ తాళాలు సోఫా మీదకు విసిరేసి చేతులు చాచాడు.

వైట్ టీ షర్ట్, డార్క్ బ్లూ జీన్స్‌లో బలంగా సౌష్టవంగా ఉన్న అతన్ని చూస్తుంటే ఆమె మనస్సంతా ఏదో అలజడి, లోపల్నుంచి ఉవ్వెత్తున ఎగుస్తున్న కోరికలు, పొంగుతున్న ఎద పరువాలు, బరువెక్కిపోతున్న ఊపిరులు, ఎప్పుడూ అలాంటి స్థితి ఆమె చవి చూడలేదు! ఆమెకి తనమీద తనకే నిగ్రహం సడలుతోంది!

"రమ్య! ఇవాళ ఈ రోజ్‌లో నువ్వు చాలా టెంప్టింగ్‌గా ఉన్నావు" ఆమె నడుంచుట్టూ చేయి వేసి దగ్గరగా లాక్కున్నాడు.

కరెంట్ షాక్ కొట్టినట్టుగా తీగలా అతన్ని అల్లుకుపోయింది!

ఆమెని అలాగే ఎత్తుకొని దివాన్‌మీద పడుకోబెట్టాడు. ఫ్యాన్‌గాలికి ఎగిరెగిరిపడుతున్న ముంగురులు, వణుకుతున్న ఎర్రటి పెదాలు, అరమోడ్పులైన కళ్ళు, పల్చటి లేత గులాబీ రంగు చీరలో కనబడుతూ కవ్విస్తున్న పరువాలు అతన్ని రెచ్చగొట్టాయి!

ఆమె మీదకు ఒరిగిపోయి ముద్దుల వర్షం కురిపించాడు. కంఠం మీదనుంచి చెవిదాకా, నుదిటిమీద నుంచి ముక్కు మీదకు జారి, బుగ్గల్ని తన పెదాలతో మృదువుగా రాస్తూ, ఎర్రటి పెదవుల మీద ఆగాడు!

"హర్షా" మూలిగింది రమ్య.

ఊపిరి గట్టిగా పీలుస్తూ అతన్నించి విడిపించుకొని "వద్దు!" అంది దూరంగా జరుగుతూ.

"ప్లీజ్!" ఆమెని బలవంతంగా తన వైపు తిప్పుకు

## బికినీ బోరుకొట్టింది

బ్లాక్‌బ్యూటీ బిపాషా బసుకి బికినీ అంటే విసుగొస్తోందిట. తెరపై బికినీలో నటించడం కొత్తేమీ కాని బిపాషా చివరిసారిగా బికినీతో కనిపించిన సినిమా 'ధూమ్-2'. 'బికినీలో కనిపించాలంటే పర్సనాలిటీ చక్కగా వుండాలి. ఏమాత్రం తేడా వున్నా చూడ్డానికి అసహ్యంగా వుంటుంది' అని బిపాషా చెబుతోందీ అంటే- తన పర్సనాలిటీలో మార్పు వచ్చిన సంగతి చెప్పకుండానే ఒప్పుకుంటున్నట్టుంది కదూ! ఇంకా కుర్రహీరోయిన్లలా వుండాలి అనుకోవడం లేదన్నమాట. వెరీగుడ్!

న్నాడు.

"వద్దు! లీవ్ మీ!" గింజుకుంది.

అతని కౌగిలి ఇంకా బిగిసింది. రమ్య "వద్దు" అంటూ అతన్ని తోసేసింది.

అతను చటుక్కున ఆమెని వదిలేసి పక్కకి తిరిగి దివాన్ మీద అడ్డంగా పడుకున్నాడు, ఉద్రేకాన్ని ఆపుకోలేక.

కాసేపటికి "హర్షా, నా మీద కోపం వచ్చిందా!" అంది రమ్య అతని పక్కగా కూర్చొని.

"ఛ..అదేం లేదు" చటుక్కున లేచి కూర్చుంటూ అన్నాడు.

"జస్ట్ ఫిఫ్టీన్ డేస్! అప్పుడు మన మధ్య ఇంకేం దూరం ఉండదు" అతని నుదుటిమీద క్రాఫ్ సరిచేస్తూ అంది.

"15 డేసంటే హాఫ్ మంత్! 24 ఇన్‌టూ 15, 360 హవర్స్, 21600 మినిట్స్, అంత దూరంలో ఉంది మన పెళ్ళి!" తాయిలం ఇవ్వకపోతే మారాం చేస్తున్న చిన్నపిల్లాడిలా అన్నాడు.

ఫక్కు మని నవ్వేస్తూ అతని బుగ్గపట్టి లాగుతూ "నా బుచ్చిబాబూ, తాళి పడ్డాక ఆ మాధుర్యమే వేరు, ఇప్పుడు కొంచెం ఓపిక పట్టాలి సారూ!" అంది.

"ఏం తేడా చెప్పు" రెండు చేతులు ఆమె భుజాల మీద వేస్తూ కళ్ళలోకి చూస్తూ అన్నాడు.

అతనితో చూపులు కలపలేక- "అమ్మో! ఇప్పుడే నీ సునామీ నుంచి బయటపడ్డాను. మళ్ళీ నా బాడీలో కరెంట్ పాస్ అయి షాక్‌లు కొడుతున్నాయి, అబ్బా, నన్ను ముట్టుకోకు, దూరం జరుగు హర్షా" అంది.

"రమ్య, ఈవాళ నిన్ను వదిలేది లేదు" మళ్ళీ ఆమెని గట్టిగా కౌగిలిలోకి లాక్కున్నాడు. కాలం స్తంభించిపోయింది. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

బలవంతంగా ఆమె నుంచి విడిపడుతూ, "ఆ దీపుగాడు వచ్చేసినట్టున్నాడు అప్పుడే!" రసభంగం జరిగిన వాడిలా లేచాడు.

"దీపూ! మై సేవర్!" కిలకిలా నవ్వుతూ రమ్య లేచింది, చీర సవరించుకుంటూ!

మునివేళ్ళతో క్రాఫ్ సవరించుకుంటూ డోర్ వైపు కదులుతూ, "ఇంకో ఛాన్స్ నాకు మళ్ళీ ఇంకో చోట దొరక్కపోతుందా, అప్పుడు చెప్తా నీ పని!" చిలిపిగా కన్నుకొట్టాడు.

రమ్య ముఖం ఎర్రపడింది.

☆☆☆

రమ్య వాళ్ళ అమ్మగారింటికి వెళ్ళి 15 రోజులు దాటింది. శ్రీహర్ష రెండుమూడుసార్లు ఆమె సెల్‌కి కాల్ చేసాడు. కానీ పొడిగా మాట్లాడి ఫోన్ పెట్టేసింది. అతను బాగా ఎఫెండ్ అయ్యాడు.

అది కార్తీక్ గమనిస్తూనే ఉన్నాడు.



"అన్నయ్యా, నాకు ఇవాళ నైట్ రావడం లేట్ అవుతుంది, కీర్తి బర్త్‌డే పార్టీ. నా దగ్గర సెంట్రల్ లాక్ కీ ఉంది. నువ్వు లోపల గడియ పెట్టకు" అన్నాడు శ్రీహర్షతో.

వెంటనే కీర్తికి ఫోన్ చేసి "కీర్తీ! ఇవాళ మన ప్లాన్ అమలు చేద్దాం. ఓకేనా!" అన్నాడు చిన్న గొంతుతో.

☆☆☆

రమ్యకి వన్ వీక్ బాగానే గడిచింది. కానీ తర్వాత బోర్ కొట్టేసింది.

'అయ్యో, కార్తీక్‌కి బయట ఫుడ్ పడదు, ఏం అవస్థ పడుతున్నాడో, శ్రీహర్ష వేళకి తినసే తినడు. పనిమనిషి వస్తోందో లేదో!' ఆలోచనలు ఆమెను తొలిచేయడం మొదలుపెట్టాయి.

ఆ రాత్రి ఎంతకీ నిద్రపట్టక బాల్కనీలోకి వచ్చింది.

"ఏమైందండీ!" చిన్నగా వదిన గొంతు వినపడుతోంది, పక్కన బెడ్‌రూంలోంచి.

"పింక్ కార్డు మొదలుపెట్టారు. నా జీతం డెబ్భైవేల నుంచి ముప్పైవేలకు కుదించారు" అన్నయ్య గొంతులో బాధ.

"అరే, ఇంత మాత్రానికే డీలా పడుతున్నారేంటి? మళ్ళీ అందరికీ మంచిరోజులు వస్తాయి. అయినా సొంత ఇల్లు, ఆస్తి ఉంది, మీరిలా డిప్రెస్ అయిపోతే; కేవలం జాబ్‌ల మీద బతికే సంసారాల వాళ్ళు ఏమైపోతారో ఒక్కసారి ఆలోచిస్తే, మన సమస్య చాలా తేలికైపోతుంది" వదిన అనునయంగా అంటోంది.

రమ్య కళ్ళముందు పొరలు విడిపోతున్నాయి!

☆☆☆

ఆఫీసు నుంచి ఇంటికి రాగానే పడుకున్నాడు హర్ష. పక్కన రమ్య లేకపోవడం వెలితిగా అనిపించి మనసంతా భారంగా అయ్యింది!

'అసలు రమ్యను దగ్గరగా తీసుకొని నెల దాటిందేమో. కానీ ఏం చేయాలి? పని ఒత్తిడికి దేనిమీదా దృష్టిపోవడం లేదు. రమ్య కూడా నావైపు అస్సలు ఆలోచించడం లేదు. నా ప్రాబ్లం అర్థంచేసుకొని సహకరించడం లేదు. నాదే తప్పు అన్నట్టుగా దూరంగా

## ఎలా అంటే అలా!

త్రిష స్వతహాగా తమిళ అమ్మాయి. అయినా తెలుగు తెరపై అచ్చతెలుగు అమ్మాయిలానే కనిపిస్తుంది. అలాగే తమిళ చిత్రాల్లోకి వచ్చేసరికి సిసలైన అరవపిల్ల అయిపోతుంది. ఆమె ఫేస్‌కి చేసే మేకప్‌ని బట్టి అలా ఆమెని మలచడం తేలిక అంటారు సినీ జనాలు. నిజమే! ఇప్పుడు త్రిష ఓ తమిళ సినిమాలో ఆంగ్లో ఇండియన్ భామగా నటించడానికి ఎంపికైందట. దీనికోసం మేకప్ టెస్ట్ చేసినప్పుడు త్రిష రూపం చూసి ఆ దర్శకుడు ఆశ్చర్యపోయాట్ట. ఇంకేం త్వరలోనే సినిమా స్టార్ట్ చేయాలని నిర్ణయించుకున్నారట ఆ నిర్మాతా దర్శకులు.

జరిగిపోతోంది. ఎలా తనని కన్విన్స్ చేయాలో అస్సలు తెలియడం లేదు! పోనీ జాబ్ మారుద్దామా అంటే అవకాశాలు లేవు. ఏం చేయాలి?" మంచం మీద అటూ ఇటూ దొర్లుతూ బాధగా అనుకున్నాడు.

ఇంతలో డోర్ తీసిన చప్పుడు. 'కార్తీక్ వచ్చినట్టున్నాడు', లేవబోయాడు కానీ అంతలో మాటలు విని ఠక్కున ఆగిపోయాడు.

"కీర్తీ..దా, అన్నయ్య రానట్టున్నాడు. కింద కార్ కూడా లేదు కదా!"

"కార్తీక్, మీ అన్నయ్య రోజూ లేట్‌గానే వస్తాడా!" కీర్తిగొంతు.

"ఆ! అంతే! వాడు ఆఫీస్‌ని, ఇంటిని బ్యాలెన్స్ చేయలేకపోతున్నాడు. పూర్‌ఫెలో! అయినా ఆ సంగతి వదిలేసి మన సంగతి చూసుకుందాం. హమ్‌తుమ్ ఏక్ కమ్‌రేమే బంద్‌హో, లెట్స్ ఎంజాయ్!" ఆనందపు పరవళ్ళు, పడుచుతనం జలపాతాలు కార్తీక్ గొంతులో.

"కార్తీక్, చాల్లే మరీ ఓవర్ అవ్వకు" కీర్తి నవ్వు అలలు అలలుగా వినపడుతోంది.

"పెళ్ళికి ముందు ఇలాంటి థ్రిల్స్ జీవితాంతం గుర్తుండిపోయే రింగ్ టోన్స్ కీర్తి!..కమాన్!" ముద్దుల చప్పుళ్ళు. మూలుగుల సన్నాయిలు.

హర్షకి తను, రమ్య పెళ్ళికి ముందు దీపు ఇంట్లో ఆడిన సయ్యాటలు గుర్తుకు వచ్చాయి. బయటికి రాలేని స్థితి. లేని నిద్ర నటిస్తూ దుప్పటి ముసుగేసాడు. కానీ అతని గుండెల్లో ఏదో అలజడి! ఏదో కోల్పోయానన్న ఫీలింగ్!

కాసేపయ్యాక,

"కార్తీక్, ఇక చాలు పద, ఇంటి దగ్గర డ్రాప్ చేయి. లేట్ అవుతోంది. అమ్మా వాళ్ళు కంగారుపడతారు" కీర్తి అంటోంది.

"సరే, వెళ్ళేముందు ఒక ముద్దు, లివ్ కిస్!"

కార్తీక్ గొంతులో సంతోషపు పరవళ్ళు. కీర్తి నవ్వులో వెన్నెల ధారలు.

☆ ☆ ☆

హర్షకి రమ్యని వెంటనే చూడాలనిపించింది. గబగబా ఆమె సెల్‌కి రింగ్ చేసాడు. రింగ్ అవుతోంది కానీ ఎత్తడం లేదు.

సడెన్‌గా అతనికి రింగ్ తన గదిలోనే వినపడుతున్నట్టుగా అనిపించింది.

"హలో!" అంది రమ్య. హర్ష గబగబా "హలో రమ్య, నిన్ను బాధపెట్టి ఉంటే, ఐ యామ్ సారీ! ప్లీజ్ వచ్చేయ్, ఐ యామ్ మిస్సింగ్ యు" అతని గొంతు వణికింది.

"సరే, మరి తలుపు తీయి" రమ్య నవ్వుతోంది ఫోన్‌లో.

"ఏ తలుపు!" అయోమయంగా అన్నాడు.

"మన బెడ్‌రూమ్ డోర్!" తలుపు తీయగానే ఎదురుగా తెల్లటి చీరలో, తలనిండా మల్లెపూలతో పాలరాతి శిల్పంలా వయ్యారంగా నిల్చుని ఉంది రమ్య.

తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు.

"రమ్య!" అన్న అతని పిలుపునకు రివ్వున బాణంలా వచ్చి అతని గుండెల్లో ఇమిడిపోయింది ఒక్క అంగలో.

"హర్ష! ఈవెన్ ఐ మిస్‌డ్ యు! అమ్మా వాళ్ళింట్లోనూ అనుక్షణం నువ్వే గుర్తుకు వస్తున్నావు. ఇక కోపం వచ్చినా, విసుగు వచ్చినా, రోజూ నీతోనే దెబ్బలాడతాను. అంతే! ఇక నిన్ను వదిలి ఎక్కడికీ వెళ్ళను" అతని కౌగిలిలో కరిగిపోతూ అంది గద్గదికంగా.

"నీకా ఛాన్స్ మళ్ళీ ఇవ్వను రమ్య! సరేనా!" ఆమెని పొదివి పట్టుకొని మంచం మీదకు చేరుస్తూ కొంటెగా అన్నాడు.

"ఛ..ఛ..హర్ష, నువ్వు దగ్గరగా ఉంటే నాకదే చాలు" అతని మెడ చుట్టూ పూలమాలలా రెండు చేతులూ వేసింది.

"లేదు రమ్యా! తప్పంతా నాదే? భగవంతుడు మనిషికి ఇచ్చిన అద్భుతమైన వరం 'శృంగారం'. ఏ వృత్తిలోనో, వ్యాపారంలోనో, పార్టీల్లోనో, తాగుడులోనో దొరకని 'కిక్' ఇందులో ఉంది. పరిపూర్ణమైన తృప్తి, పటిష్టమైన ఈ దాంపత్య జీవనంలో ఉంది. అన్నీ తెలిసినా పని ఒత్తిడి, బ్యాలెన్స్ చేయలేని పరిస్థితి. ఐ యామ్ సారీ..."

"హర్షా! వదిలేయ్, నో మోర్ అపాలజీస్..నేనూ నీ ఆఫీసు ఒత్తిడిని అర్థం చేసుకోలేకపోయా" రమ్య తన పెదవులతో అతని పెదవులను మూసివేసింది మరి మాట్లాడనివ్వకుండా.

☆



## నయనతార డాన్సులు

గతంలో నయనతారకి డాన్స్ మీద అంతగా పట్టు వుండేది కాదు. కానీ ఈమధ్య పట్టుదలతో డాన్సుని బాగా ప్రాక్టీసు చేసిందిట. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాలో అతనితో సమానంగా స్టెప్పులేసిన నయనతారని చూసిన యూనిట్ వాళ్లు ఆశ్చర్యపోయారట. ఎన్టీఆర్ ఎంత ఫాస్ట్‌గా డాన్స్ చేస్తాడో అందరికీ తెలుసుగా. అతనితో సమానంగా నయనతార కూడా స్టెప్పులేసి అదరగొట్టిందిట.